# సిల్లీ జోక్స్

సరస్వతి


సరస్వతి పబ్లికేషన్

సత్యనారాయణపురం, విజయవాడ - 11

| | | |
|---|---|---|
| **FIRST EDITION** | **:** | 2003 |
| **PUBLISHED BY** | **:** | SARASWATHI PUBLICATION<br>*Satyanarayana puram, Vijayawada- 11* |
| **Price** | : | ***Rs.*** **30** |

# సిల్లీ జోక్స్

★ విలేఖరి : ఈ మధ్య రచయిత్రులు వెనక పడ్డారు కదా దీనిమీద మీ అభిప్రాయ మేమిటి మేడమ్
రచయిత్రి : ఏముందీ స్త్రీల రచనలకు పత్రికల్లో రిజర్వేషన్ ఇప్పిస్తే సరి

★ భిక్షగాడు : అమ్మా ఇంత అన్నం ఉంటే పెట్టమ్మా
కాంతం : దుక్కలాగున్నావ్ ఇలా ముష్టెత్తుకోకపోతే కష్టపడి నాలుగురాళ్ళు సంపాదించుకోవచ్చు కదా
భిక్షగాడు : గున్న ఏనుగులా వున్నావ్ ఓ పూట అన్నం మానేసి ధర్మం చేశావంటే నీ ఆరోగ్యానికే మంచిది పైగా ముక్తి మార్గం కూడా

★ సినీ నిర్మాత వద్దకు వేషం కోసం వచ్చిన వ్యక్తిని ఉద్దేశించి నిర్మాత ఇలా అడిగాడు.
నిర్మాత : మీరింత వరకూ ఎన్ని ఫిల్మ్స్ లో నటించారు
నటుడు : సుమారు తొమ్మిది పది ఫిల్మ్స్‌లో నటించాను సార్
నిర్మాత : ఏవీ ఓరెండు ఫిల్మ్స్ పేర్లు చెప్పండి
నటుడు : సారీ సార్ అవన్నీ బ్లూఫిల్మ్స్ అసలు విషయం చెప్పి సిగ్గు పడ్డాడు

★ "నేను ఎక్కువగా మా ఆవిడ చేసిన అట్లు తింటాను మరి నువ్వు. మా ఆవిడ చేత చివాట్లు.

★ తండ్రి:- "చూశావ్‌రా.... నువ్వు చదువు కోకపోతే రేపు నీచేత కూడా ఇలాగే పూలమ్మిస్తాను తెలుసా...?
కొడుకు:-" వాళ్ళ నాన్న వాడి చేత ఎందుకలా పూలమ్మిస్తున్నాడో తెలుసా వాళ్ళ మోరయితే పెద్దది... వాడి మోరయితే చిన్నది... అందుకని

★ గట్టిగా అరుస్తున్న పేషంట్‌ని ఉద్దేశించి....
డాక్టర్:-" అరవటం ఆపు.. నీ పన్ను నేనింకా పీకలేదు...."
పేషంట్:-" ఆవిషయం నాకు తెలుసండీ.... కానీ మీ బూటుతో నా కాలును త్రొక్కేస్తున్నారు అందుకని!"

★ వెంకటపతి:- "ఏరా... చలపతి... నీపెళ్ళిలో కన్యాదానికి ముందు మీ మామగారు మీ కాళ్ళు కడుగుతూ ఏదో చెప్పారు. ఏమిటా రహస్యం...?" ఆసక్తిగా అడిగాడు.
చలపతి:- "కాళ్ళుపట్టడం వసుదేవుడంతటి వాడికే తప్పలేదు అని అన్నాడు" ఉక్రోషంగా చెప్పాడు.

★ విలేఖరి:- "మీరు తీస్తున్న సినిమా ట్రాజెడియా... కామెడియా?"
దర్శకుడు:- "అప్పుడే ఎలా తెలుస్తుంది విడుదలయ్యాక హిట్టయితే కామెడీ. ఫట్ అయితే ట్రాజెడీ...!"

★ రమ్య:- "నువ్వు మీ ఆయన్నివదిలేశావట కదా....?"
శ్వేత:- "అవును.... పెళ్ళియిన వారం రోజుల్లోనే వాడి తల్లితండ్రులను వదిలి వేరే కాపురం పెడదామన్నాడు. పెంచి పెద్ద చేసిన వారినే వదిలేసిన వాడు రేపు నన్నూ వదిలివేయడని గ్యారంటీ ఏమిటీ...? అందుకే ముందుగా నేనే వదిలేశాను.

★ 1వ భిక్షగాడు:- "అర్జంటుగా ఇంగ్లీష్ నేర్చుకుందామనుకొంటున్నావు ఎందుకు..?"
2వ భిక్షగాడు:- "అమెరికా వెళ్ళి డాలర్లు అడుక్కుందామని
1వ భిక్షగాడు:- "ఆ...."

★ రమేష్:-" నా అభిమాన హీరో నటించిన సిన్మాలన్నీ కనీసం నీలుగైదు సార్లయినా చూస్తాంటాను తెలుసా...."
నరేష్:-" పాపం ఒక్కసారి చూస్తే అర్థంకాదేమో...!"

★ ఝాన్సీ: "వేసవిలో గేదెలు పాలివ్వటం తగ్గిస్తాయి కదా మరి అన్ని ఖాతాలకీ మునుపటి లాగే పాలని ఎలా సప్లయి చేయగలుగుతున్నావ్....?"
పాలవాడు : "గేదెలు పాలివ్వటం తగిస్తాయి కానీ మున్సిపాలిటీ కుళాయిల్లో నీరు రావటం మానేయవుకదండీ...." అనేసి నాలుక్కరుచుకున్నాడు.

★ ఏమిటీ వారం రోజులనుండి మా అమ్మాయినే చూస్తూ అల్లరి చేస్తున్నావట ఒక్కసారి మా ఆవిడను చూశావా.....?"
"చూశానండీ.... కానీ నాకు మీ ఆవిడకన్నా మీ అమ్మాయే బాగా నచ్చింది....!" ఎంతో వినయంగా చెప్పాడు.

★ గిరి : "మీ ఆవిడ వంటవాడితో లేచిపోయిందట కదా ఇప్పుడేం చేస్తున్నావ్ రా....?"
హరి : "ఏంచేస్తాను మరో వంటవాడిని పెట్టుకుని భోజనం చేస్తున్నాను" నెమ్మదిగా చెప్పాడు ఆ వెర్రివెంగళప్ప.

★ సుబ్బారావు : "కడివెడు గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ అంటే ఏమిటరా .. అప్పారావ్...?"
అప్పారావ్ : "ఏముందీ...టౌన్ మొత్తాన్ని గడగడలాడించే నేను బక్కగావుండే నా భార్యకు భయపడటం." అంటూ చెప్పాడు దిగులుగా.

★ రాణీ : "మా ఆయన పవన్‌కళ్యాణ్ నేను భూమిక వాడిన సబ్బు వాడతాం తెలుసా వదినా...!"
వాణీ : "అలాగా.... మేము ఒకరు వాడేసిన సబ్బును అస్సలు వాడం వదినా....!"

★ "ఓ ముద్దూ లేదు ముచ్చటాలేదు" నిష్ఠూరంగా అంది హీరో గారి భార్య
"ఏం చెయ్యమంటావ్ చెప్పు షూటింగుల్లో" ముద్దులు పెట్టి పెట్టి ముద్దంటే విరక్తి పుట్టింది డార్లింగ్ అంటూ అనునయించాడు హీరో.

★ రాజు : "ఏంటీ.... నీకు సైకిల్ త్రొక్కడం అప్పుడే వచ్చేసిందా...?" అశ్చర్యంగా అడిగాడు చింటూ.
కిరణ్ : "అవును రా... సైకిల్‌ని క్రిందపడేసి త్రొక్కడం వచ్చేసింది...." అంటూ అసలు విషయం చెప్పాడు బంటి

★ రామయ్య : "ఉరి శిక్ష నుండి ఎలా తప్పించుకున్నావురా అబ్బిగా....?"
సుబ్బయ్య : "ఏముందీ.... ఆఖరి కోరికగా 'ఈ కథకు ముగింపు' లేదు అనే డైలీ సీరియల్‌నులాస్ట్ ఎపిసోడ్ వరకూ చూస్తానన్నాను....!"

★ ఆచారి : "అయ్యా వైద్యులు గారూ... మీ వద్దకు ఎటువంటి కేసులు వస్తుం టాయి..?"
వైద్యుడు : "చైత్ర వైశాఖ మాసాల్లో వడదెబ్బ కేసులు శ్రావణ మాసంలో అజీర్తి డయోరియా, భాద్రపద మాసంలో కడుపు ఉబ్బరం కేసులు వస్తుంటాయి."

★ విలేఖరి : మీ పిక్చర్‌కు బెస్ట్ ఫిలిం అవార్ట్ వచ్చిందా ఎలా.....? ఆశ్చర్యంగా అడిగాడు.
నిర్మాత : "ఆ.... ఏముంది...మా ఎడిటర్ కొత్తవాడు తీసిన ఫిల్మ్‌లో మూడు వంతులు కట్ చేసి మిగిలిన దాన్ని ఎడాపెడా అతికించేశాడు చూసిన వారికి అసలు పిక్చర్ ఏమిటో అర్ధం గాక ఆర్ట్ ఫిలిం అవార్డ్‌ని ఇచ్చారు."

★ సర్వర్ : "మీకు మాత్రమే ఉప్మాకావాలా..... మీ స్నేహితుడికి వద్దా....?
కస్టమర్ : "వద్దు....నేను పప్పురుబ్బేటప్పుడు కబుర్లు చెప్పటానికి తోడుగా ఉంటాడని తీసుకు వచ్చానులే....." అంటూ అసలు విషయం చెప్పాడు.

★ లాయర్ : "నువ్వు నిర్దోషివని రుజువైంది. నిన్ను వదిలేశారు నువ్వింక హాయిగా ఇంటికి వెళ్ళిపోవచ్చు.
దొంగ : "అలాగే అర్థమైంది గానీ.... మరి నేను దొంగతనం చేసిన సొమ్ము మాటేమిటి అది నేనే ఉంచుకోవాలా.....? మీకిచ్చేయాలా.....?

★ ఇదేంటండి ఇంత ఇబ్బందిగా అనిపిస్తుంది అంది శోభనం గదిలో పెళ్లి కూతురు
కొత్తకదా చిరాకుగా అనిపిస్తుందిలే
ఇంతకుముందు యిలా ఎప్పుడు అనిపించలేదండి బావను జ్ఞప్తికి తెచ్చుకుంటూ అనేసి నాలుకకర్చుకుంది.

★ తల్లి : చిన్న పిల్లలు తొందరగా అన్నం తినేసి నిద్రపోవాలి లేకపోతే బూచోడొస్తాడు
చింటూ : బూచోడంటే డాడీ కాంపుకెళ్ళినప్పుడల్లా వస్తాడే ఆ శంకరం అంకులేనా మమ్మీ

★ తన భర్తకున్న చెడు అలవాట్లకు విసుగుచెంది రోజా పేపరులో రహస్యంగా బాక్సు నెంబర్‌తో పెళ్ళి ప్రకటన ఇచ్చింది
వారం తర్వాత ఆమెకు ఒకే ఒక లెటరు వచ్చింది దాన్ని ఎంతో అనందంగా చూసింది రోజా ఆ లెటరు చింపి చదివి తలపట్టుకుంది అందుకు కారణం దాన్ని వ్రాసింది ఆమె భర్తే.

★ ప్రియురాలు నుండి ముద్దులు పుచ్చుకున్నావ్ కదా ఆ తర్వాత ఏమయ్యింది
వాళ్ల అన్నయ్య దగ్గర్నుంచి గుద్దులు తీసుకోవలసి వచ్చిందిరా

★ రాధ : నిన్న సాయంత్రం మీ ఆయన నువ్వనుకుని నన్ను వాటేసుకున్నాడే
పద్మ : అప్పుడు నువ్వేం చేసావ్
రాధ : కాసేపు నేనుకూడా మీ ఆయన్ని మా ఆయననుకున్నాననంతే

★ బాబ్జి : అమ్మాయిలు అబ్బాయిని రేప్ చేస్తే
సుబ్బారావు : చచ్చినా చెయ్యరు ఎందుకంటే అబ్బాయిలు చాలా మంచివాళ్ళు రేప్ చెయ్యకముందే అమ్మాయిలకు లొంగిపోతారు

★ శోభనం రాత్రి అడిగాడు శ్రీధర్
లైటార్పేయమంటావా అని
వొద్దు నాకు మొదటినుండి ఇలాగే అలవాటు సిగ్గుపడుతూ చెప్పింది మెలికలు తిరిగిపోతూ పద్మ

★ ఊరుకాని వూరెళ్ళి ఉద్యోగం చేస్తున్నావు నీ రూమ్‌కి మగాళ్లనెవ్వరినీ రానివ్వకు ఫోనులో కూతురుతో చెప్పింది తల్లి
నా రూమ్‌కి యెవ్వరినీ రానివ్వను మమ్మీ! అంత అవసర మొచ్చినప్పుడు వాళ్లరూమ్‌కి నేనే వెళతాను భరోసా ఇచ్చిందా కూతురు

★ సందేహాల్రావు : గురూ నీకో న్యూస్ నీ గర్ల్‌ఫ్రెండ్ నెలతప్పిందట వాళ్ల నాన్నను తీసుకుని నీ దగ్గరకు బయలుదేరిందట
జోక్సు్రావు : అన్యాయం ఆమె నాకు పరిచయం అయ్యి పది రోజులే అయ్యింది

★ సంధ్య : పనిమనిషి మీద అనుమానంగా ఉందన్నావు యెందుకే
అసూయమ్మ : ఇంతకుముందైతే మా ఆయన్ని "అయ్యగారు" అని పిలిచేదల్లా యిప్పుడు బావగారు అని పిలుస్తోంది మరి.

★ పెళ్లయిన ఆడదానిని రేప్ ఎందుకు చేసావు
పెళ్లికాని ఆడదాన్నయితే పెళ్లిచేసుకోమంటుందని

★ మా ఆయిన్ని ఎప్పుడు చూసినా నాకు మూడొచ్చేస్తుంది అంది రాధ
అవును కదూ! నాకూ అంతే అంటూ నాలుక కర్చుకుంది పక్కింటి పద్మ

★ భార్య : మీ జీవితంలో యెవరికైనా మేలుకలిగే పనేదైనా చేసారా?
భర్త : నిన్ను పెళ్ళిచేసుకున్నాగా

★ శ్వేత : మన పెళ్లి అయిన తరువాత శోభనం తెల్సిందా రాజేషు
రాజేషు : సాధారణంగా అంతేకదా డియర్ అయినా నీకెందుకొచ్చిందా అనుమానం
శ్వేత : ఇంతకుముందు ఈ విషయంలో వెంకటేషు అటుదిటు చెప్పి నన్ను మోసం చేసాడులే

★ శ్రీలక్ష్మి: మా ఆయన రిటైరవడం వల్ల నాకు బాధగా వుంది వదినా
పద్మజ : యెందుకు బాధ
శ్రీలక్ష్మి: రిటైరయిపోయాను కాబట్టి ఇంట్లో వంటకూడా చెయ్యనని మొండి కేస్తున్నాడు

★ స్నేహ : వంటచేసుకుని ఆఫీసుకు రావడం కష్టంగా వుంది వంటమనిషి కావాలన్నావు మరి
ఆశారాణి : అక్కర్లేదు పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకున్నాయిక మా ఆయనే వుంటాడుగా వంట చెయ్యడానికి

★ రాజేషు : అబ్బ మొదటి ముద్దు ఎంత బాగుందో నీకు కూడ అలాగే అనిపించిందా పద్మ
పద్మ : ఏమో బాబూ ఎప్పటివో పాత విషయాలు అడిగితే యెలా అసలే నాకు గుర్తుండి చావదు

★ సుబ్బారావు : నిన్నటిదాకా అలివేలు నా ప్రాణం నా ప్రేయసి అంటూ మురిసేవాడివి పెళ్ళికాగానే యిలా హింసిస్తావేమిటి
హడల్‌గొట్టారావు : ప్రియుడిగా అలా పొగడడం నా కర్తవ్యం ఇప్పుడేమో భర్తగా యిలా చేయడం నా బాధ్యత

★ ఆండాళ్ళమ్మ : అరే ఈ ఫొటో మా వారి పెళ్ళికి ముందునాటి ఫొటో అని ఎలా కనిపెట్టేసారు
పంకజం : ఆ ఫొటోలో మీవారు నవ్వుతూ ఆనందంగా వుంటేనూ

★ భార్య : రాత్రి మీకు కలలో పీచుమిఠాయి తిన్నట్లు కల వచ్చింది కదండీ
భర్త : అవును నీకెలా తెలుసు?
భార్య : రాత్రి మీ దిండు దూది అంతా తినేసారుగా మరి

★ భార్య : నాకు వంకాయ, బీరకాయ తప్ప మరే కూరా వండడము రాదు
భర్త : అయితే వాటిలో యిప్పుడొండిందే కూర

★ జడ్జి : కట్టుకున్న భార్య అని చూడకుండా ఎందుకలా రేప్ చేసావ్?
భర్త : సార్‌సార్ చీకటిలో ఆమె నా భార్య అని సరిగా పోల్చుకోలేక అలా చేసాను అదే తెల్సుంటే ఆమె వంటిమీద చెయ్యి వెయ్యడానికి జడిసి చచ్చేవాడిని

★ బాబూమోహన్ : ఇదేంట్రా! మీ యింటిలో పిల్లిని ఎలుక తరుముతుంది?
బక్కవీరయ్య : ఏముందీ పిల్లిని నేను పెంచుతూనే వుంటే ఎలుకని మా ఆవిడ పెంచుతుంది మరి

★ భార్య : గుళ్ళో దేవుడిని ఏం కోరుకున్నారు
భర్త : మనశ్శాంతినిమ్మని
భార్య : అంటే నేను బ్రతికుండకూడదనేగా కళ్ళెర్ర చేసింది పంకజం

★ భార్య : ప్రతి చిన్నవిషయానికి వాడినెత్తిన అలా బాదుతారెందుకు
భర్త : రేపు పొద్దున పెళ్లిచేసుకుని వాడు నాలా బాధపడకుండా ఇప్పట్నుంచే వాడి బుర్ర రాటుదేలేలా చేస్తున్నానంతే

★ సౌందర్య : మీ చేతులు అందంగా ఉండటానికి ఏమిచేస్తున్నారు?
రాశి : మా ఆయనచేత అంట్లు తోమిస్తానంతే

★ భార్య : ఏమండి బీరువా చప్పుడైంది పక్కగదిలో దొంగ వచ్చినట్లున్నాడు వెళ్ళి వాడిని పట్టుకోండి
భర్త : నీకేమైనా పిచ్చా వాడి దగ్గర కత్తి ఉంటుంది
భార్య : ఉండనివ్వండి మీకు యిన్సూరెన్సు ఉందిగా

★ లత : మెజీషియన్‌ను పెళ్ళిచేసుకోవడం చాలా తప్పయిందే
లలిత : ఏమయ్యిందే
లత : వంట చెయ్యమన్నప్పుడల్లా మాయమవుతున్నారాయన

★ రంభ : నీ చేతులకి "గ్లౌసెస్" తొడుక్కో చరణ్
చరణ్ : ఏం?
రంభ : మా ఆయన ఫింగరు ప్రింట్సు ఎక్స్‌పర్టు కదా నువ్వు నన్ను తాకితే ఆయ పసిగట్టేస్తారు మరి

★ పప్పుధాన్యాలు అధికంగా తింటే నేను త్వరగా కోలుకుంటానని చెప్పాడు డాక్టర్ అన్నాడు భర్త
అయితే గన్నేరు పప్పు తీసుకురమ్మంటావా? పరధ్యానంగా అడిగింది భార్య

★ జాణ : అబ్బబ్బ ! ఈ మగాళ్లతో వేగలేం డ్రస్ చేసుకుంటూ వుంటే ఒకటే తొందర పెట్టేస్తారు
నెరజాణ : మరే డ్రస్ తీసేటప్పుడైతే మరీను

★ భర్త : ఏమేయ్ దొంగలు నానోటిలో గుడ్డలుకుక్కి ఇంట్లొ నగలు డబ్బంతా దోచుకెళుతుంటే అలాచూస్తూ ఊరుకోక ఇరుగు పొరుగు వారిని పిలవచ్చుగా
భార్య : మీరేకదండి నేను రాత్రుళ్ళు ఎక్కువగా అరుస్తున్నానని మౌనం పాటించమని ప్రమాణం చేయించుకున్నారు అందుకే అరవలేదు

★ సత్యారావు : మా ఆవిడకు నేనంటే ఎంతో ప్రేమ అర్ధరాత్రి ఐనా చూడకుండా వేడినీళ్ళు కాచిస్తుంది
అప్పలరాజు : వేడినీళ్లను అప్పుడేం చేస్తావు? స్నానం చేస్తావా
సత్యాలావు : కాదు అంట్లు కడుగుతాను

★ "భార్య గొప్పదా? బ్రాంది గొప్పదా?
బ్రాంది గొప్పది
అదెలా?
బ్రాంది తలలోకి మాత్రమే ఎక్కుతుంది భార్యలా తలపైకెక్కి కూర్చోదుగా

★ భర్త : కొవ్వొత్తి తానుకాలిపోతూకూడా ఇతరులకు వెలుగునిస్తూనే ఉంటుంది మనిషంటే అలా వుండాలి
భార్య : నేను అనుకుంటూనే వున్నాను మీరు నన్ను కాల్చి చంపేసి మరోపెళ్లి చేసుకుందామని చూస్తున్నారు అంటూ యేడుపు లంకించుకుంది

★ తల్లి : మీ ఆయన నిన్ను బాగా చూసుకుంటున్నారా?
కూతురు : చూసుకుంటున్నారమ్మా అయితే ఈ మధ్య ఆయన కార్తీకదీపం, యిద్దరిపెళ్ళాల ముద్దులపోలీసులాంటి సినిమాలు చూపిస్తున్నారు నాకెందుకో అనుమానంగా వుందమ్మా

★ ఏమిటే? మీ ఆయనమీద అనుమానంగా వుందంటున్నావు ఏమయ్యిందీ?
నాకు కాటన్ చీర మా పనిమనిషికి పట్టుచీర తెచ్చారే పండక్కి

★ మా ఆవిడతో చాలా తలనొప్పిగా ఉందిరా నన్ను ప్రత్యక్ష దైవంగా రోజూ పూజిస్తానంటోంది
అందుకు సంతోషించాలిగాని తలనొప్పి అంటావేం
మరేం ఆ దేవుడ్ని కోరినట్లుగా పట్టుచీరలు, నగలు లాంటి వరాల్ని రోజూ కోరుతోంది

★ కొడుకు : నాన్నా! అమ్మకు కళ్లు తిరుగుతున్నాయట హాస్పటల్‌కి తీసుకెళితే మంచిది
తండ్రి : వద్దులేరా బాబూ ఆ డాక్టరుగారి బిల్లును చూస్తే మనందరికి కళ్ళు తిరుగుతాయి

★ భర్త : అంటే నీకు నాకన్నా చీరలంటేనే అంతిష్టమా?
భార్య : అవును నాకు చీరలంటేనే ఇష్టం వాటినైతే ఎప్పుడంటే అప్పుడు మార్చుకోవచ్చు మిమ్మల్నైతే అలా కుదరదుగా మరి

★ ఏమండోయ్ మన పెళ్లి విశేషాలు పేపరులో వేశారు చూశారా? అంది భార్య
అవును చూశా నగరంలో ప్రమాదాలు అనే శీర్షిక క్రింద వేసారు గమనించావా?'' టక్కున అన్నాడు భర్త

★ సోము : ఏమిటి పిచ్చికుక్క కరిచి మూడు నెలలయినా ఇంజక్షన్ తీసుకోలేదా! ఎందుకని తీసుకోలేదు?
వెంకట్ : రాబీస్ రాగానే మా ఆవిడ్ని కరుద్దామని

★ రాజు : మమ్మీ చిల్డ్రన్స్ డే వుంది, వుమన్స్ డే వుంది మరి జెంట్సు డే లేదా
తల్లి : ఆ విషయం మీ డాడీని అడుగు చెబుతారు
తండ్రి : యింతకుముందు వుండేదిరా నేను మీ మమ్మీని పెళ్ళిచేసుకున్నాక పోయింది

★ భార్య : నిజం అంటే ఏమిటి? నమ్మకం అంటే ఏమిటి?
భర్త : మన అబ్బాయి శ్రీను నా కొడుకా అనడం నిజం నా కొడుకు అనడం నమ్మకం అర్ధమైందా?

★ అబ్బా ! నా మెదడు తినకండి విసుగ్గా అంది
నీది మరీ బడాయి లేనిదాన్ని నెనెలా తినగలను భర్త ప్రశ్న

★ రాధ : రాత్రుళ్ళు మా ఆయనగార్కి నిద్రపట్టడం లేదు డాక్టరుగారూ
డాక్టర్ : ఎప్పట్నుంచి
రాధ : ఊర్నుంచి మా చెల్లెలు వచ్చినప్పటినుంచి

★ ప్రశ్నల్రావు : పెళ్లికొడుకు పెళ్ళికూతురు యిద్దరూ నీకు కావల్సిన వాళ్ళేకదా మరి వాళ్లకు ఏం ప్రజెంటు చేసావు
తెలివిల్రావు : కలర్ టి.వీ. పెళ్లికొడుక్కి రిమోటు పెళ్లికూతురుకి ప్రజెంటు చేసానంతే

★ మూడు పెళ్ళిళ్ళు ఎందుకు చేసుకున్నావు?
మరి మా నాన్నగారు గుణవతి, రూపవతి, విద్యావతిని చేసుకోమని అంటుండేవారండి

★ ఇద్దరు ప్రేమికులు ఓ ప్రముఖ క్రికెటర్ దగ్గరకు ఆశీస్సులు కోసం వెళ్లారు దానీకా క్రికెటరు మీ జీవితం మూడుఫోర్లు ఆరు సిక్సర్లుగా అని ఆశీర్వదించాడు.

★ పెళ్లయినప్పటినుండి సంధ్య ఒక్కసారికూడా ప్రేమగా పలకరించలేదు అంతకు ముందు రోజుల్లో పార్కులో తప్పనిసారిగా పలకరించేది

అదేంట్రా అంత గాఢంగా ప్రేమించుకున్నారు కదా

అదే నాకూ అర్థం కావట్లేదు కనీసం నా పెళ్లికికూడా రాలేదామె

★ పద్మ : డాడీ నేను శ్రీధర్‌ను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను కాని అతను పరమ నాస్తికుడు దేవుడు- దెయ్యం, స్వర్గం-నరకం అనేవేమి లేవంటాడు

తండ్రి : డోంట్‌వర్రీ బేబీ పెళ్లైన తర్వాత అన్నీ వున్నాయంటాడు నిన్ను చేసుకున్నాక

★ నా ప్రియురాలు నన్నుమోసం చేసిందిరా అనంత్, ఎలాగురా? ఆమెకి పెళ్ళైన సంగతి మా ఆవిడ చెప్పేదాకా నాకు తెలీనే తెలియదురా

★ కూతురు : అమ్మా నాక్కాబోయే భర్త కల్తీ వ్యాపారం చేస్తున్నాడని అనుమానంగా వుందే

తల్లి : ఎందుకొచ్చిందా అనుమానం?

కూతురు : నాకు ఆయన వ్రాసిన ఉత్తరంలో మనిద్దరమూ పాలూనీళ్లలా, చక్కెర గోధుమరవ్వలా, బియ్యంలో రాళ్లలా కలిసి మెలిసి వుందాం అని వ్రాసాడే.

★ మనం ఇలా ఎన్నాళ్ళు ప్రేమించుకోవాలి రాజేష్

నీ పెళ్లో నా పెళ్లో అయ్యేంతవరకూ

★ ఏమోయ్ గోపీ ప్రేమ వివాహాల గురించి పూర్తిగా వ్యతిరేకంగా మాట్లాడి ఫస్టు ప్రైజ్ కొట్టేసావ్ కదా మరి మీది ప్రేమ వివాహం కదా? అడిగాడు కామేషు మేము చేసిన వెధవపని మరెవరూ చేయకూడదని తన ప్రేయసిమీద కసిగా అన్నాడు గోపి

★ దారినపోతున్న రాధను ముద్దెట్టుకుని....
సారీ మా ఆవిడనుకున్నా అన్నాడు నవ్వుతూ వెంకట్
ఫెళ్ళున చెప్పుతోకొట్టి సిగ్గుపడుతూ అంది.. సారీ మా ఆయన అనుకున్నా దిమ్మెరపోతూ చెంప పట్టుకుని చూస్తుండి పోయాడు

★ మాయాజాలంచేసే వ్యక్తిని ఓ అమ్మాయి కలిసి ఇలా అంది
సార్ ! నేను ప్రేమించిన అబ్బాయి నన్ను మోసం చేశాడండి
అయ్యోపాపం దానికి నేనేం చేయగలనమ్మా అడిగారు మెజీషియన్
నాకొచ్చిన కడుపు మాయం చేస్తారని అడిగింది అమ్మాయి

★ ఓ సినీ తారని అడిగాడు విలేకరి
మీకు ఎక్కువగా సంతృప్తి కలిగే సీన్స్ ఏమిటి
శోభనం సీన్స్ టక్కున చెప్పింది తారామణి

★ రచయిత : రచయిత్రి ప్రేమించుకున్నారు పెద్దల అనుమతితో పెళ్లికూడా చేసుకున్నారు
వారిని శోభనం గదిలోకి పంపారు ఒకరి నొకరు ముద్దులు పెటుకున్నారు కాసే పయ్యాక మిగతాది వచ్చేవారం అంటూ నిద్రలోకి జారిపోయారు

★ దొంగతనం చేసినోళ్లు ఏనాటికైనా పశ్చాత్తాప పడతారని ఈమధ్యనే నాకు తెల్సింది అడిగాడు రాజా?
పెళ్లికి ముందు నేను మా ఆవిడ మనసు దొంగిలించి ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నానుగా బాధగా చెప్పాడు సుధాకర్

★ నా గర్ల్ ఫ్రెండ్ స్నేహతో ప్రేమ నిత్యనూతనంగా వుండాలంటే ఏంచెయ్యాలి? చిట్కా చెప్పమని అడిగాడు అప్పారావు
వెరీసింపుల్! పెళ్ళి వూసెత్తకుండా ప్రేమించుకోవటమే టక్కునన్నాడు డిప్పారావు

★ భర్త : ఏమేవ్ ఎవర్ని తీసుకొచ్చానో చూడు
భార్య : ఎవరండీ ఈ అమ్మాయి
భర్త : ఈసంసారాన్ని నేనొక్కదాన్నే ఈదలేను అనిగొడవ చేస్తున్నావుగా అందుకే నీకు తోడుగా వుంటుందని తీసుకొచ్చాను.

★ మీరు పదికాలాలపాటు ఇలాగే చల్లగా వుండండి దీవించాడు మామగారు కూతుర్ని, అల్లుడ్ని
ఊరికే దీవిస్తే ఎలా మామగారూ ఆ చేత్తొనే ఓ కూలరో, ఎ.సినో కొనివ్వండి మీరు దీవించినట్లుగానే చల్లగా వుంటాం అన్నాడా గడసరి అల్లుడు

★ వెంకట్ : నువ్వు మనపెళ్లికి సరేనంటే హాయిగా నీతోటే గడిపేస్తా చెప్పింది పద్మ
కాదంటే చచ్చిపోతావా ? ఆందోళనగా అడిగాడు
ఛఛ....... మా ఆయనతోటే గడిపేస్తా చెప్పింది నిక్కచ్చిగా పద్మ

★ మా ఇంట్లో వయసులో ఉన్న ఆడపిల్లలున్నారు బ్రహ్మచారులకు గది అద్దెకివ్వం అన్నాడు యింటి యజమాని
ఏం మీ అమ్మాయిలకి పెళ్లయన మగాళ్ళు అంటేనే యిష్టమా? అన్నాడు అద్దె యిల్లు వెతుక్కునే శేషు

★ పెద్దవాళ్లు ఎప్పుడెలా ప్రవర్తిస్తారో తెల్సుకోవటం చాలా కష్టం సీరియస్‌గా అన్నాడు చంటి
ఏం జరిగింది? అడిగాడు చిట్టి
నేను పరీక్షలో తప్పినందుకు నానా గొడవ చేసారు మా అమ్మా నాన్నలు అదే మా అక్క నెల తప్పిందని ఫంక్షన్ చేసారు విచారించాడు చంటి

★ మన టైపిస్టు రీటా తనకు యింక్రిమెంటు యివ్వాలని డిమాండ్ చేస్తోంది సార్
యివ్వకపోతే ఏం చేస్తుంది
యికనుండి మోడ్రన్ డ్రస్సులో కాక సాంప్రదాయబద్ధంగా చీరలు కుట్టుకు వస్తానని బెదిరిస్తోంది సార్ చెప్పాడు క్లర్కు

★ అదేమిటి గోపి నిన్న నా మెడచూసి ముద్దొస్తుందన్నావు మరి ఈరోజు నాచేతులు ముద్దొస్తున్నాయి అంటున్నావు అడిగింది వనజాక్షి
నిన్న నీ మెడకు బంగారు గొలుసు వుంది ఈరోజు నీ చేతులకు బంగారు గాజులు ఉన్నాయి మరి అని నాలిక్కరుచుకున్నాడు రమేషు

★ పార్కులో ఇద్దరు ప్రేమికులు మాట్లాడుకుంటున్నారు
గీతా ఒక ముద్దివ్వు అడిగాడు రాజేషు
ఒక గంటాగు రాజేషు అంది గీత
గంటదాకా ఎందుకు
నేనిప్పుడే లిప్‌స్టిక్ వేసుకువచ్చాను చెరిగిపోదూ మరి

★ రెస్టారెంటులో అమ్మాయి చెయ్యిపుచ్చుకుని ప్రాధేయ పడ్డాడు ప్రియుడు ఏదీ డార్లింగ్ చల్లగా, తియ్యగా రెండుమాటలు చెప్పు ఇప్పుడు
ఐస్ క్రీం....ఫ్రూటు సలాడ్ చెప్పిందామె

★ ప్రియుడు : ఏదైనా సినిమాకు వెళదాం ప్రియా
ప్రియురాలు : ఇప్పుడు కాదు పెళ్లయిన తర్వాతే
ప్రియుడు : అప్పుడు మీ ఆయన పంపుతాడా

★ రాశి : వంటరాదని మీ ఆయనగారు కసురుకున్నారా రోజువచ్చి నేను సాయం చేస్తానులే
రమ్యకృష్ణ : నాకు ప్రేమించడంకూడారాదని అంటుంటారు మరి దానికేం చేస్తావ్
రాశీ : ఆ-

★ నేను ఒకవేళ నీ ప్రేమను తిరస్కరిస్తే నిజంగా ఆత్మహత్య చేసుకుంటావా జాలిగా అడిగింది విజయ
అవును విజయ సాధారణంగా అలాగే చేస్తుంటాను ఎటో చూస్తూ అన్నాడు రాజేషు

★ నీ బాయ్ ఫ్రెండ్ సంజయ్ నీ వెంట పడి వేధిస్తున్నాడా ప్రేమించానని పెళ్లి చేసుకోమనీ వేధిస్తున్నాడా అడిగింది రంజిత స్నేహితురాల్ని
దానికైతే ప్రాబ్లమ్ ఏముందీ? అతను నావెంటపడి వేధిస్తున్నది అప్పుకోసమట నిట్టూరుస్తూ చెప్పింది స్నేహితురాలు

★ ఆమె : నిన్న రాత్రి నాతో నిన్ను తప్ప వేరే ఎవర్నీ ప్రేమించలేదు అని చెప్పింది మీరేకదూ
అతను : ఎన్నిగంటలకు

★ రాధ : కావాలంటే రేపు రాత్రికి నీ రూమ్‌కి వస్తాను యీ రోజు మాత్రం కుదరదు
రాజేషు : ఏం ఎందుకు?
రాధ : ఈ రోజు సురేషుకు మాటిచ్చాను

★ ఏమోయ్ రంజిత్! మీ ముత్తాతగారింటి పునాదులలో లంకె బిందెలు దొరికాయటగా
దొరికినమాట నిజమే! కాని వాటినిండా అప్పట్లో ఆముసలాళ్ళు వ్రాసుకున్న ప్రేమలేఖలు తప్ప మరేంలేవు

★ ఏరా ఈ మధ్య ముగ్గులేయడం నేర్చుకున్నావట యెందుకని అడిగాడు బ్రహ్మం
మరేంలేదురా మా పక్కింటి సంగీతను ముగ్గులోకి దించు దామని

★ నా ప్రియురాలు నా కెప్పుడు చాలా విలువైన మాటలు చెబుతూ ఉంటుందిరా

"ఎలా..."?

తను ఎప్పుడు నాతో ఫోన్ లోనే గంటలు గంటలు మాట్లాడుతూ వుంటుందిలే

★ అనంతానికి అన్ని అనుమానాలే నిరోధ్‌లు కొంటూ...

కొంపతీసి రంధ్రాలుండి గర్భంగాని రాదుగదా.....!అడిగాడు షాపువాడ్ని

భయపడకండి సార్ అలాంటిదేదైనా జరిగితే "ఎక్ఛేంజ్" గ్యారంటీ వుంది చెప్పాడు షాపతను

★ వర్షం నన్ను నా ప్రియురాల్ని విడదీసిందిరా విచారంగా చెప్పాడు గాలేశ్వరరావు స్నేహితుడితో

ఎలా?

మేం వేసుకున్న మేకప్‌లు వర్షానికి చెరిగిపోయాయి మరి.....

★ ప్రేమ అంటే త్యాగం అంటారు ఎందుకండీ? అంది కల్పన సందేహంగా

అవును మరి మీనాన్న కట్నం యివ్వకపోతే మన ప్రేమ త్యాగమే అవుతుంది కదా అన్నాడతడు నవ్వుతూ

★ నాకు ఈ బ్రా కరెక్టుగా సరిపోతుందా అందమైన అమ్మాయి అడిగింది సేల్స్‌మాన్‌ని

జస్ట్ వెయిట్! అదిగో నాభార్య అక్కడ నిల్చొనివుంది ఆవిడ అటు వెళ్లగానే మీకు వేసి చూసి చెబుతాను అన్నాడు సేల్స్‌మేన్

★ నా మెడలో తాళి యెప్పుడు కడతారండీ? అడిగింది విమల
కేంద్రంలో స్థిరంగా ఐదేళ్ళు పరిపాలించగలిగే గవర్నమెంటు
వచ్చినప్పుడు చెప్తాడు వెంకటేశు పేపర్లోంచి తలయెత్తకుండా

★ పెళ్లి కాకముందు ప్రియుడు ప్రియురాలితో ఏమంటాడు?
నువ్వు లేకుండా నేను బ్రతకలేను అని
మరి పెళ్లయ్యాక
నీతో నేను బ్రతకలేను అనీ

★ ఇంటికి వచ్చిన అబ్బాయితో కాఫీ కావాలా? టీ నా?అని అడిగింది
అమ్మాయి అతిధి మర్యాదలు చేస్తూ
టీ తర్వాతది కావాలి అన్నాడు అబ్బాయి కొంటెగా

★ ఏంటండి మరీ అంత అర్జంటయితే ఎలా?
శోభనం గదిలో అడుగుపెడుతూనే బట్టలులాగేస్తున్న
పెళ్ళికొడుకుతో అన్నది పెళ్లికూతురు
పోలీసులొస్తే గొడవవుతుంది అనేసి నాలిక్కరుచుకున్నాడు
పెళ్లికొడుకు

★ నెలరోజులు క్రిందట కేంపుకు వెళ్ళిన భర్త భార్యకు చెక్ పంపిస్తూ
యిందులో 500 ముద్దులు పంపిస్తున్నాను నేను వచ్చిన తర్వాత
నా దగ్గర డ్రా చేస్కో అని రాసిన భర్తకు ఈవిధంగా జవాబిచ్చింది
నాకు ఎక్కౌంట్ లేదుగా మీరు పంపిన చెక్కును ఎదురింటి
సుబ్బారావుకిచ్చి డ్రా చేసుకున్నాను

★ పాపం భార్య పోయిందన్న బాధతో చూడు అతనెలా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడో?
అదేం కాదురా భార్య బ్రతికుండగా అతడు కనీసం యేడవటానికి కూడా భయపడేవాడు యిప్పుడు స్వేచ్ఛగా యేడుస్తున్నాడంతే

★ జ్యోతిష్కుడు : మీకు త్వరలో పెళ్ళవుతుంది
ఆనందం : అది సరే మరి ఈ పెళ్లికి మా ఆవిడ ఒప్పుకుంటుందంటావా?

★ రాయి నీటిలో వేస్తే మునుగుతుంది ఎందుకని దానికి ఈతరాదు కనుక

★ రాజశ్రీ : మా అమ్మమ్మకి 90 యేళ్ళు తలమీద ఒక తెల్ల వెంట్రుక లేదు తెలుసా
స్మిత : అబ్బా అంత వయసుదాకా జుట్టు అంత నల్లగా ఎలా వుంది
రాజశ్రీ : నల్లగా మాత్రం ఎలా వుంటుంది అసలు నెత్తిమీద జుట్టే లేకపోతేనూ

★ మా ఫ్రెండు పెళ్లిచేసుకుంటున్నాడు ప్రజెంట్ చెయ్యటానికి మంచి బుక్కు సజెస్ట్ చెయ్యండి అడిగాడు కొండ
అంత కష్టాన్ని చిరునవ్వుతో భరించటం ఎలా అన్న పుస్తకాన్ని చూపించాడు బుక్‌షాప్ ఓనర్

★ భార్య : ఏమండీ నేను పాట పాడతాను మీరు తాళం వెయ్యండి
భర్త : ఇంటిలోపల తాళం ఎప్పుడో వేసాను ఎవరూ రారు నువ్వు పాడటం మొదలు పెట్టవచ్చు

★ యిక జీవితాంతం మావాడి తిండి, బట్టా ప్రభుత్వమే చూసుకుంటుంది
ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా యేంటీ
అబ్బే మొన్ననే యావజ్జీవ కారాగారశిక్ష వేసారులే

★ భార్య : యేమండీ మీరు జీవితంలో యెంతమందిని ప్రేమించారు
భర్త : యిప్పుడవన్నీ ఎందుకూ?
భార్య: ఆహ-నాకన్నా ఎక్కువమందినా తక్కువమందినా తెల్సుకుందామని
భర్త: హా

★ అన్నట్లు మీ కంపెనీకి వాచ్‌మేన్ కావాలని ప్రకటించారుకదా యేమైనా రెస్పాన్స్ వచ్చిందా
ఆ బాగా వచ్చింది మా ఆఫీసుకి వాచ్‌మేన్ లేదని తెల్సుకుని రాత్రే దొంగలుపడి మొత్తం దోచుకుపోయారు

★ ఆ సురేష్ లేడూ? వాడూ నేనే గాంధీని నా ఆశయాలన్నీ గాంధీ ఆశయాలే అంటూ తిరుగుతున్నాడు నన్నందరూ గౌరవించాలి అని తెగగోలచేస్తున్నాడురా
వెంకటేషు : నేనే గాడ్సే అని కాల్చిపారేయ్ వెధవని

★ రాధా మనం రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుందామా అయితే సాక్షిగా ఎవర్ని తీసుకెళదాం?
నువ్వేం వర్రీకాకు రాజూ! మా ఆయన పని చేసేది ఆ ఆఫీసులోనే కదా

★ నువ్వు నారీలోకానికి ఆదర్శం లంచం తీసుకున్న భర్తను పట్టిచ్చి దేశానికి ఎంతో మహోపకారం చేశావ్ పొగిడారు తోటి ఆడవాళ్లు అవును మరి లంచం డబ్బులు యేనాడూ ఇంటికి తీసుకొచ్చి నా కిచ్చిన పాపాన పోలేదుమరి అసలు సంగతి చెప్పింది అనసూయమ్మ

★ తండ్రి : స్కూల్‌లో అన్నీ బాగా నేర్చుకుంటున్నావా?
కొడుకు : అన్నింటిలోనూ నేనే ఫస్టు నాన్నా ఒక్క చదవటంలో తప్ప

★ భర్త : నీ వంట చాలా అద్భుతంగా వుందోయ్ మీ అమ్మ దగ్గర నేర్చుకున్నావా
భార్య : లేదండి మా నాన్నదగ్గర నేర్చుకున్నాను

★ పోయిన మీ పర్సు తెచ్చిస్తే రు. 2000 ఇస్తామని ప్రకటించారు కదా
అవును నీకేమైనా దొరికిందా....
అబ్బే లేదండి వెతకటానికి వెళుతున్నాను ఏమైనా అడ్వాన్స్ యిప్పిస్తారేమోనని వచ్చా

★ అమ్మా ధర్మం చెయ్యి తల్లి
దున్నపోతులా వున్నావు కష్టపడి పనిచేసుకోలేవూ
అంతేలేవమ్మా! పశువులకి మనుషులు కూడా పశువుల్లాగే కనిపిస్తారట

★ మీరు దోచుకున్న డబ్బును పాడుబడ్డ బిల్డింగులో పంచుకుంటే పోలీసులెలా పట్టుకున్నారు
పాడుబడ్డ బిల్డింగు అనుకొని వెళ్ళాంగాని చీకట్లో సరిగా కనబడలేదు అది పోలీస్ స్టేషనని

★ చిట్టి : మా టీచరుకి దైవభక్తి ఎక్కువ మమ్మీ
తల్లి : నీకెలా తెలుసురా?
చిట్టి : నేనెప్పుడు సమాధానం చెప్పినా ''మైగాడ్'' అని అంటుంటుంది మరి

★ తల్లి : టీచర్ అంటే దైవంతో సమానంరా
కొడుకు : అందుకేగా మమ్మీ ఈ రోజు టీచర్ అరికాలుమీద కొబ్బరికాయ కొట్టివచ్చాను

★ భర్త : నాకు రాత్రి పక్కింటి రాధ కలలోకి వచ్చింది
భార్య : ఒంటరిగానే వుందా?
భర్త : అవును ఏం
భార్య : ఆమె భర్త నా కలలోకి వచ్చాడు మరి

★ భర్త : కష్టసుఖాలను మనం సరిసమానంగా పంచుకోవాలి
భార్య : అలాగేనండి మీరు కష్టాలు నేను సుఖాలు పంచుకుందాం సరేనా
భర్త : హా!

★ భర్త : ఏమేవ్ సీత ఈ బట్టలుతికినట్లు లేవ్?
భార్య : అదేంటండి వుతికానుగా ఇంకా మురికిగా వున్నాయేంటి?.
భర్త : అబ్బే అదేం కాదు జేబులో మర్చిపోయిన డబ్బులు వున్నవి వున్నట్లుగా వుంటేను

★ భిక్షగాడు : అయ్యా పిడికెడన్నం పెట్టించండి
రాజేష్ : అలా పైకి వెళ్ళు
భిక్షగాడు : చిత్తం బాబు లిఫ్ట్ ఎటుందండి
రాజేష్ : హా.....

★ ఆనంద్ : నాకు ఎనభైయేళ్లవాడికి వుండాల్సిన ఆరోగ్యం వుందని చెప్పాడు డాక్టర్
బాబ్జి : మరి దిగులుగా వున్నావేం?
ఆనంద్ : ఎందుకంటే ఇప్పటి నా వయస్సు యాభైయే కనుక

★ నన్ను పెళ్లి చేసుకుంటే నీ ప్రతిచిన్న కోరికని తీరుస్తాను రోజా అన్నాడు వెంకట్
అయితే పెద్దకోరికల మాటేమిటి? కోపంగా ప్రశ్నించింది రోజా

★ గుండెపోటు వస్తే ఏం చెయ్యాలి డాక్టరు గారూ? అడిగింది సంధ్య
ఎందుకడుగుతున్నారు? అన్నారు డాక్టరు
మరేం లేదు ఐదువేలు పెట్టి పట్టుచీరకొన్నాను మా వారికి చూపించాలంటే నింపాదిగా అసలు సంగతి చెప్పింది సంధ్య

★ నువ్వు బదులు తీసుకెళ్లింది ఆరుస్పూనులు కాఫీపొడి కదూ ఐదు స్పూన్లే తిరిగిస్తున్నావేంటీ
ఆ మధ్య ఒకసారి నువ్వు మాఇంటికొచ్చినప్పుడు ఒక కప్పు కాఫీ తాగివెళ్ళావు కదా

★ డాక్టర్ : మీ భార్య 24 గంటలకంటే ఎక్కువబ్రతకదు
అమాయకరావ్ : ఫర్వాలేదు డాక్టర్ యిన్ని రోజులు ఓర్చుకున్నవాడ్ని ఈఒక్కరోజు ఓర్చుకోలేనా

★ ఆండాళమ్మా : పిన్నిగారూ మేము అప్పుడప్పుడు హొటల్‌లో భోజనము చేస్తున్నామని మీకెలా తెలిసింది
సరస్వతి : మీ యింట్లోవున్న వంటసామాన్లు మీద హొటల్ పాపం అన్నపేరు కనబడితేను

★ సుబ్బారావు : విమానం పైకి వెళ్లాక మనుషులు చీమల్లాగా అతిచిన్నగా కనబడుతారు
అమాయకరావు : అవునోయ్ నువ్వు చెప్పింది నిజమే మనుషులు చీమల్లాగా చిన్నగా కనబడుతున్నారు
సుబ్బారావు : యేడ్చినట్లుంది విమానం యింకా గాలిలోకి లేవనేలేదు అన్ని చీమలే

★ అల్లుడు గారు నా పరువు తీస్తున్నారంటె నమ్మ
యేం చేస్తున్నారండి
అలా వీధిలోకెళ్లి చూడు చిన్నపిల్లాడిలాగ సైకిలుటైరును పుల్లతో తోసుకుంటూ ఆఫీసుకి పరిగెడుతున్నారు

★ తండ్రి : ఏరా జేబులో రెండురూపాయలు తీసావా
కొడుకు : నేనసలు చూళ్లేదు నాన్నా అయినా అందులోవుంది ఒక్కరూపాయే

★ భార్య : ముంతాజ్‌కోసం షాజహాన్ తాజ్‌మహల్ కట్టించాడు కదా! మరి నాపేరు మీద నా జ్ఞాపకంగా ఏమి కడతారు
భర్త : ఇంకా వేరే ఏం కట్టాలి? నెల నెల నగలచీటి పాత్రల చీటి పట్టుచీరల చీటి నీ పేరున కడుతూనే వున్నాగా అంతకన్నా ఇంకా యేం కట్టాలి

★ గొప్పలు చెప్పుకునే వాడంటే?
చిన్నప్పుడు నేను వానొచ్చినప్పుడు వస్తాయి కదా మెరుపులు ఆ వెలుగులో చదువుకున్నాను అని చెప్పేవాడు

★ జేబులు కత్తిరించడం నేరమని తెలియదా? కోపంగా అడిగాడు జడ్జి
తెలుసునండి బాబు కాని నేను టైలర్‌ని

★ యేంటి సార్! హెూటల్‌కి గ్రైండరుతో వచ్చారు ఆశ్చర్యంగా అడిగాడు వెయిటర్
టిఫిన్ తిన్నాక పిండి త్వరగా రుబ్బవచ్చని..... చెప్పాడు కష్టమర్

★ మీ అబ్బాయి పెళ్లివిషయం మాట్లాడాలి ఇంటి దగ్గర ఎప్పుడు ఖాళీగా దొరుకుతారని అడిగాడు పరంధామయ్య
ఇంటి దగ్గర ఖాళీ ఎక్కడండి ఎప్పుడయిన ఆఫీసుకు వచ్చేయండి అన్నాడు ఆచారి.

★ మీ తాత వయోవృద్ధుల స్కూల్లో చేరారట బాగా చదువుకున్నారా అడిగాడు రమేషు
ఓ..బ్రహ్మాండంగా చదువుతున్నాడు మాతాతకి అన్ని వచ్చే సేయ్ చదవ గలుగు తున్నారు వ్రాయగలుగుతున్నాడు. మా పక్కింటి బామ్మగారికి ఈ మధ్యనే లవ్ లెటర్ కూడా వ్రాసారు చెప్పాడు కుమార్

★ నేను ఎంతటి గొప్ప విషాన్నయినా తిని హరించుకోగలను గొప్పగా చెప్పుకున్నాడు రమేషు
సైనెట్ విషాన్ని కూడానా అడిగాడు కుమార్
అదొకవిషమా దానికంటె ఎన్నో రెట్లు గొప్పదయిన మాఆవిడ చేతి వంటనే రోజు తింటూ హరించుకోగా లేనిది చెప్పాడు రమేషు

★ ఆడపిల్లలు పక్కనుండగా ఎప్పుడు ఒంటిచేతితో కారు నడపకూడదు అన్నాడు తండ్రి
అలా నడుపుతే ఏక్సిడెంట్లు అవుతాయి కదా నాన్న అడిగాడు కొడుకు
కాదు పెళ్ళిళ్ళవుతాయి ఎంతో అనుభవమున్న తండ్రి చెప్పాడు.

★ ఏమండీ పక్కింటి సుబ్బారావుగారు వాళ్ళపక్కింటిలోని సుబ్బలక్ష్మిని వుంచుకున్నాడట అంది అన్నపూర్ణ
ఈ విషయం నీ కెలా తెలుసే అడిగాడు రామనాథం
మొన్న మీరు క్యాంపు కెళ్ళినప్పుడు ఆయనే ఈ విషయం చెప్పాడులెండి అంది అన్నపూర్ణ

★ క్లబుడాన్సర్‌తో తిరగడం మానెయ్యకపోతే నీకు పాకెటు మనీ ఇవ్వను తండ్రి బెదిరించాడు
ఇక నుంచి నా పాకెటుమనీ పెంచకుంటే ఆ డాన్సర్‌నే పెళ్ళి చేసుకుంటాను కొడుకు బెదిరించాడు

★ దొంగలు ఇంటిలోపడి నేను చేసిన పిండివంటలన్నింటిని తినేస్తున్నారు అర్జంటుగా పోలీస్‌కి ఫోన్ చెయ్యండి అర్ధరాత్రి భర్తని లేపి అంది కరుణ
ఆమాత్రం దానికి పోలీసులకెందుకు ఫోన్ చెయ్యడం డాక్టర్‌కి ఫోన్ చేస్తే సరి పోతుంది అన్నాడు సృజన్.

★ అపర్ణ బ్యూటీ కాంటెస్ట్‌లో పాల్గొనగానే ఎన్నో అవకాశాలు వచ్చాయి
ఎక్కడనుండి
ప్లాస్టిక్ సర్జెన్ల దగ్గరనుంచి

★ కవిత ప్రతివారం తన ముఖానికి బంకమట్టి వ్రాస్తుంటుంది
అందువల్ల ఆమె అందంగా కనిపిస్తుందా
కొద్దిరోజులు కనిపిస్తుంది కాని తరువాత బంకమట్టి ఎండిపోయి రాలిపోతుంది.

★ మీరు పళ్ళు పీకుతున్నప్పుడు పేషెంట్లదగ్గర సహకరించరు కదా వారి నోరును ఎలా తెరిపిస్తారు డెంటిస్ట్‌ను అడిగాడొక మిత్రుడు నా బిల్లును చెప్తానంతే టక్కునవారు నోరుతెరుస్తారు చెప్పాడు డెంటిస్టు

★ ఏమండీ జ్యోతిష్కులవారు మీరు నాఇంటి అద్దెను ఎప్పుడు చెల్లిస్తారు అడిగాడు ఇంటి యజమాని
పది రూపాయలివ్వండి మీ చేయి చూసి చెబుతాను అన్నాడు జ్యోతిష్కుడు

★ అంత ముసలిగా వున్నాడు మీ తాతా అడిగింది లక్ష్మి
కాదు మా ఆయనే నవయవ్వన గుళికలు వాడి అలా ముసలాడిగా మారిపోయారు.

★ పోయిందే
ఏమిటి తలనొప్పా
కాదు పరీక్ష

★ ఏం తప్పుచేసావు రోజు కాళ్ళకి దణ్ణం పెడుతున్నావు అడిగాడు మాథవ్
మిమ్మల్ని పెళ్ళిచేసుకున్నాను కదండీ అంది అపర్ణ

★ "ప్రతిదానికి కంగారు పడేవాడు ఎవరు"
దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి ప్రయాణిస్తు - ఇదేంటిలా నార్త్ డైరెక్షన్‌లో వెళ్తోంది అని చైను లాగేవాడు.

★ ఏరా వంశీ నీ స్నేహితుడు భార్యకు భయపడడు అంటున్నావు ఆ కిటుకేదో తెలుసుకోకూడదూ అడిగాడు సురేష్
ఆ - వాడికింకా పెళ్ళికాలేదులే అదే కిటుకు -" చెప్పాడు వంశీ

★ మీరు తీస్తున్నానని ప్రకటించిన అప్పులోడు సినిమా ఏమయ్యింది సార్? అడిగాడు విలేకరి
"నేచురాలిటిగా తీయాలని సినిమాలో మా హీరోగారు చేసిన అప్పులు తీర్చలేక మా నిర్మాత అప్పులు పాలై సినిమా ఆగిపోయింది.

★ "ఏమోయ్ నాకు లాటరీలో లక్షరూపాయలొచ్చాయ్?" అన్నాడు శ్రీనివాస్
'ఆ విషయం అలా వుంచండి నన్నడగకుండా ఓ రూపాయి ఎందుకు ఖర్చుపెట్టారు?' అడిగింది కమల

★ ఈ చీర రంగు వెలిసిపోతుందా? అడిగింది అపర్ణ
అది మీవారి ఉతుకుడిని బట్టి వుంటుంది దానికి మేమెలా గ్యారంటీ ఇవ్వగలం? అన్నాడు సేల్సుమాన్

★ 'మరీ దిగులుగా వున్నారేం? అడిగాడు ఓ సన్యాసి
'పూర్వాశ్రమ భార్యను చూసొస్తానని రెండు రోజులుగా లీవడిగా గురువుగారు ఇవ్వననేసారు? చెప్పాడు మరో సన్యాసి

★ మా సందులో రచయిత మహాగట్టివాడోయి
ఎలా చెప్పగలవు?
తన పేరుతో ఒకటి, కలం పేరుతో ఒకటి మొత్తం రెండు రేషన్ కార్డులను సంపాదించాడు.

★ మీ సర్వర్‌కు ఇంత పొగరు పనికిరాదండి కోపంగా అన్నాడు వేణు
ఏం చేసాడండి అడిగాడు మేనేజర్
నేను గవర్నమెంటు ఆఫీసులో పనిచేస్తున్నానని తెలుసుకుని బిల్లును టేబుల్ కిందనుంచి ఇస్తున్నాడు మరింత కోపంగా చెప్పాడు వేణు.

★ హలో 'బుష్' ఉన్నారా
లేరండీ ఆయన 'ఫిలిప్స్' యింటికి వెళ్ళారు
అలాగయితే ఆయన రాగానే 'సోనీ' ఫోన్ చేసిందని చెప్పండి

★ "వయోజన విద్యపై మీ అభిప్రాయం" విద్యామంత్రిని ప్రశ్నించాడో విలేకరి
'అది చాల మంచి పథకం నన్నడిగితే దాన్ని చిన్నప్పటినుంచి అమలుచేస్తే బాగుంటుంది' అన్నారు మంత్రిగారు

★ మన ఆస్థాన వైద్యుడిని వెంటనే అరెస్టు చెయ్యాలి ప్రభూ
ఎందుకు మంత్రివర్యా
యుద్ధానికి రాకుండా లీవ్ పెడుతున్న సైనికులకు ఆయన దొంగ మెడికల్ సర్టిఫికెట్స్ ఇస్తున్నారు.

★ సర్వర్ ఏమున్నాయి అడిగాడు గోపాల్
కంప్యూటర్ డిజైన్ పరోటా, రాడర్ దోసె...చెప్పాడు సర్వర్

★ నిద్రలో నడిచే అలవాటుంది డాక్టర్
ఇంత మాత్రానికే అంత దిగులుగా వున్నారేం
పర్మిషన్ లేకుండా బయటకు వెళ్తున్నందుకు శాలరి కట్ చేస్తున్నారు

★ పేషెంటుకు స్పృహ వచ్చిందా
పేషెంటుకి వచ్చింది ఆపరేషన్ సక్సెస్ అయిన ఆశ్చర్యం నుంచి
సర్జన్‌గారికి స్పృహరాలేదు చెప్పింది నర్స్

★ 'అల్లుడుగారేం చేస్తున్నారమ్మా?' అడిగాడు తండ్రి
నిద్రపోతున్నారు నాన్న
అదికాదమ్మ ఆఫీసులో సంగతి అడుగుతున్నా
అక్కడా ఇదేవరస నాన్నగారు అంది కూతురు

★ సార్ ! బిల్ బుక్సు అయిపోయాయి ఏం చెయ్యమంటారు అడిగాడు వెయిటరు
ఏం చేస్తాం తింటున్న వారి చేతులలోనే బిల్‌రాసి పంపు అన్నాడు మేనేజర్

★ డాక్టరు: ఇంతకుముందు ఓ హొటల్‌లో పనిచేసినట్టున్నారు
ఎలా చెప్పగలవు
ఇంజక్షన్ చేయించుకున్నాక నా దగ్గర డబ్బుల్లేవు అంటే ఆసుపత్రిలో దుప్పట్లు బెడ్‌షీట్లు ఉతికించాడు

★ వంద గుడిసెలు తగలబడిపోయాయి కదా, మంత్రిగారు పరామర్శకి వచ్చారా అడిగాడు వెంకట్రావు
లేదు, ఐదొందల గుడిసెలు తగలబడిపోతే కాని ఆయన పరామర్శకి రారట చెప్పాడు గోపాలం

★ యజమాని - సేవకుడు అనే తారతమ్యం లేకుండా వుండా లంటారు. అది నా జీవితంలో సాధించాను అన్నాడు మేనేజర్
ఎలా సాధించారు మీ అమ్మాయిని మీ నౌకరికి యిచ్చి పెళ్ళి చేస్తారా అడిగాడు గుమాస్తా
కాదు మా ఆవిడ ఊరెళితే ఆ స్థానాన్ని మా పనిమనిషికి ఇచ్చాను చెప్పాడు మేనేజర్

★ ఎందుకు తాత ఏడుస్తున్నావు అడిగాడు వంశీ రోడ్డుమీద కూర్చుని ఏడుస్తున్న ఓ ముసలితాతను
మా తాతకొట్టాడు మరింత ఏడుస్తూ బదులిచ్చాడు తాత

★ అమ్మాయికి సంబంధం ఫిక్స్ చేసావట ఎక్కడ? అడిగాడు వెంకట్రావ్
గేదెని కొందామని సంతకెళ్ళా అక్కడే సెటిల్ అయ్యింది ఫిక్సు చేసేసాను అన్నాడు గోపాలం

★ నేను మొదటి రాత్రి గదిలోకి వెళ్ళగానే మా ఆయన నన్ను గట్టిగా పట్టుకుని చేతులు, కాళ్ళు, ముక్కు, మెడ అన్ని
ముద్దు పెట్టుకున్నారా అడిగింది లక్ష్మి
లేదు నగలని ముద్దుపెట్టుకున్నారు

★ నటుడిని పెళ్ళిచేసుకోవడం తప్పని పెళ్ళిచేసుకొన్నాక తెలిసొచ్చింది బాధగా అంది బిందు
ఎలా అడిగింది అపర్ణ
మా శోభనానికి మరో నాలుగు నెలలుదాకా డేట్సు లేవంట మరింత బాధగా చెప్పింది బిందు

★ నువ్వు మీ ఆవిడను ముద్దెందుకు పెట్టుకున్నావు ! అడిగాడు డాక్టర్
ఆ విషయం మీకెలా తెలుసు అనుమానంగా అడిగాడు రాజేష్
ఇందాక మీ ఆవిడవచ్చి కుక్కకరిస్తే చేయించుకునే ఇంజక్షన్ చేయించుకుని వెళ్ళిందిలే చెప్పాడు డాక్టర్

★ నా భార్య నన్ను తిట్టినతిట్టు తిట్టకుండా బాధిస్తున్నది బాధపడ్డాడు రమేషు
అదృష్టవంతుడవు మా ఆవిడ నన్ను కొట్టినచోట కొట్టకుండా బాధిస్తున్నది తాను బాధపడ్డాడు

★ "వదినగారు అన్నయ్యగారు ఈ మధ్య కాస్తలావయినట్లున్నారు అడిగింది విమల"
అవునొదినా నన్నుడాక్టరు రెస్టుతీసుకోమన్నాడని ఈనెల్లాళ్ళుగ ఆయనను కొట్టడం మానేసాను చెప్పింది కమల

★ ఏదో పెళ్ళికాకముందు పొదుపు చేస్తుందంటే అదిమంచిదే కదాని పెళ్ళి చేసుకున్నాను బాధగా చెప్పాడు రమేషు
యిప్పుడేమయ్యిందేమిటి అంతగాబాధపడుతున్నావు అడిగాడు కుమార్
షేవింగ్‌ని కత్తిపీటతో చేసుకోమంటున్నది! మరింత బాధగా చెప్పాడు రమేషు

★ మన ప్రేమ సంగతి మా నాన్నకి చెప్పమని నన్నెందుకు తొందరపెడుతున్నావు అడిగింది స్రవంతి
అలాగయినా మీ నాన్న నీ పెళ్ళి త్వరగా చేస్తాడని- చెప్పి నాలిక కరుచుకున్నాడు కృష్ణ

★ మీ హొటల్ ప్రత్యేకత ఏమిటోయి అడిగాడు వంశీ
బిల్లివ్వడానికి ముందరే అందరికి ఉచితంగా బి.పి. టాబ్లెట్లు యివ్వడం చెప్పాడు సర్వర్

★ ‘‘మా నాన్న లక్షాధికారి అని తెలిసిన నా ప్రేయసి
నీకు పెన్ని అయిందా తెలివిగా అడిగాడు రమేషు
‘‘కాదు కోటీశ్వరుడిని చేసుకొని వెళ్ళిపోయింది చెప్పాడు కుమార్’’.

★ కమల బస్ ఎక్కింది అందులో కూర్చోవడానికి చోటు లేకపోవడంతో ఓ ముసలమ్మతో నేను గర్భవతిని దయచేసి కూర్చోడానికి నాకు కొంచెం చోటిస్తారా అడిగింది
అలాగా నిన్ను చూస్తే అలా కనిపించటం లేదమ్మా యింతకి ఎన్నో నెలా అడిగింది ముసలావిడ కొంచెం చోటిస్తు
యింకా నెల కాలేదు గంటే అయింది అందికమల సిగ్గుపడుతూ

★ మీ ఆయన నీరసంగా వుంటున్నారేం వదినా ! అడిగింది లక్ష్మి
అదేం చోద్యమో వదినా! అక్కడికి ఈ మధ్యన ఆయన నీరసంగా వుంటున్నారని రోజుకోసారి అన్నం పెడుతున్నాను చెప్పింది కమల

★ ప్రముఖ నటీమణి కల్పనశ్రీ ఒకరోజు విరామసమయంలో విలేకరితో విరామ సమయంలో నాకు ఇంగ్లీషు నవలలు చదవడమంటే ఇష్టం అంది
అది మంచిదేకాని ఆ చదివేదేదో సరిఅయిన దిశలో పట్టుకుని చదివితే మంచిది నసిగాడు విలేకరి

★ నువ్వు మా అబ్బాయిని కొట్టినందుకు నేనేమి అనను కాని వాడిని మీ అత్తగారి ముందు మాత్రం కొట్టకు బ్రతిమాలుకున్నాడు మామగారు
అదేం మామగారు అడిగింది కోడలు
వాడిని నువ్వు కొట్టడం చూస్తే అది కూడా నన్ను కొట్టడం మొదలుపెడుతుంది చెప్పాడు మామగారు

★ మరింత బద్ధకస్తుడిని బద్ధకస్తుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పొరపాటయి పోయింది
ఏం జరిగిందేమిటి
కనీసం మా సంఘం మీటింగులకు రావడానికి కూడా బద్ధకిస్తున్నాడు

★ ఈ సమాజంలో అన్యాయం ఎవరిదిరా
మగజాతినే ద్వేషిస్తు మగవాళ్ళు లేనిదే క్షణం కూడా బ్రతకలేని ఆడవాళ్ళదే అన్యాయంరా

★ రోజూ నీ వెంటపడి అల్లరిపెట్టే శ్రీనివాస్ ఈమధ్య కనపడడం లేదేమిటి? అడిగింది
ఏం లేదు అతడికి మా క్లాస్‌మేట్ కుమారిని పరిచయం చేసానంతే చెప్పింది కమల

★ చీకటిలో వెళుతున్న వంశీని అటకాయించాడో దొంగ
నా దగ్గరేముంటుంది నాయనా- పెళ్లయినవాడ్ని విరక్తిగా జవాబిచ్చాడు వంశీ

★ లోన్ వచ్చినా సంతోషంగా లేవేమిట్రా అడిగాడు రమేషు
ఎలా వుండమంటావు లోన్ వచ్చింది పదివేలయితే ఖర్చయ్యింది పాతికవేలు అన్నాడు కుమార్

★ డాక్టరు గారు మీరు వ్రాసిన మందులలో పైదెక్కడ దొరలేదుసార్ అన్నాడు పేషెంటు
ఎలా దొరుకుతుంది చెప్పండి అది మా పేరు అన్నాడు డాక్టర్

★ ఏమిటి దొంగిలించబడ్డ చీరలన్నీ ఇంటికే వచ్చేసాయా అడిగింది లక్ష్మి

అవును పిన్నిగారు దొంగోడి భార్యకు ఈ డిజైన్ చీరలేవీ నచ్చలేదట కవరింగ్ లెటర్‌తోబాటు చీరలన్నీ మాయింటి ఎడ్రస్‌కే పార్శిల్‌చేసి పంపేశాడు చెప్పింది కమల

★ మీ వయస్సెంతండి అడిగింది బిందు
ముప్ఫైఏళ్ళు
కాని యింకా బాగా వయసున్న వారిలా కనబడుతున్నారే అదంతా నేను వ్రాసుకునే క్రీముల మహిమలెండి చెప్పింది అపర్ణ

★ నువ్వు అతడిని వెధవా, చెత్తవెధవా అని తిట్టావా అడిగారు జడ్జిగారు
తిట్టానండి
నువ్వు అతడిని పరమ చెత్తవెధవా అని కూడా తిట్టావా
లేదండి దానిసంగతే మరచిపోయాను అన్నాడా ముద్దాయి

★ నేనిచ్చిన చెక్కు అందిందా అడిగాడు రమేషు
మూడుసార్లు అందింది, ఓ సారి నీదగ్గరనుంచి రెండుసార్లు బ్యాంకు వాళ్ల దగ్గరనుంచి చెప్పాడు కుమార్

★ నా భార్య యివాల్టినుంచి నాతో పోట్లాడదు సంతోషంగా చెప్పాడు అజయ్
ఏం ఎందువల్ల అడిగాడు విజయ్
ఆమె చచ్చిపోయినందువల్ల మరింత సంతోషంగా చెప్పాడు అజయ్

★ మా ఊర్లో సైకిల్ దొంగతనాలు జరగడం ఆగిపోయాయి?
ఎందువల్ల?
ఆ దొంగలకు సైకిల్స్‌ను దొంగిలించి బోర్ కొట్టిందట అందు వల్ల వాళ్ళు ఇప్పుడు కార్లను దొంగిలిస్తున్నారు

★ శ్రీనివాస్‌కి పూర్తిగా చెవుడొచ్చేసింది నా ఉద్దేశ్యం ప్రకారం అతడు ఉద్యోగాన్ని పోగొట్టుకుంటాడు అంది లక్ష్మి
ఏం కాదు అతడిని కంప్లయింట్ల సెక్షన్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తారంతే చెప్పింది కమల.

★ ఈవిడిని తరచుగా ఈ హోటల్‌లోనే చూస్తుంటా ఒకావిడను చూపించి అడిగా డు భాస్కర్
అవునండి ఆవిడ ప్రతి హనీమూన్ ఇక్కడ జరుపుకోవడం అలవాటు అన్నాడు రిసెప్షనిస్ట్

★ మా ఆవిడ నా మాటలను వింటుంది?
ఎప్పుడేమిటి?
రాత్రి నిద్రపోయాక

★ నిజం చెప్పండి మీకు చిన్నిల్లు లేదు? అడిగింది స్రవంతి
ఎందుకులేదు ఇదే చిన్నిల్లు పెద్దిల్లు వేరేగా వుంది! అన్నాడు కృష్ణ

★ నీకు వంట చెయ్యటంవచ్చా? శోభనం గదిలో భార్యను మురిపెంగా అడిగాడు శ్రీనివాస్
ఓ....... బాగా వచ్చండి మా అమ్మ నిన్ననే నేర్పింది అంది కమల సిగ్గుపడుతూ

★ అంత అందమైన చొక్కా ఎక్కడిదోయ్
ఒకరోజు క్యాంప్‌నుంచి అర్థరాత్రి ఇంటికి వెళ్ళాను అక్కడ బెడ్‌రూంలో ఇది పడివుంది వేసుకుని చూస్తే నాకు కరెక్టుగా సరి పోయింది అట్టె పెట్టేసుకున్నాను.

★ మా ఆయన నన్ను ప్రపంచంలో కెల్లా అందమైన యువతివి నీవే అన్నాడు గొప్పగా చెప్పుకుంది లక్ష్మి
నిన్న మా ఆయన దగ్గరకు వచ్చి తనకళ్ళను పరీక్ష చేయించుకున్నప్పుడే ఆ విషయం గ్రహించాలే చెప్పింది కమల

★ ఇంతవరకు బాగానే వున్నాడు కదా ఇంతలోనే ఏమయిందని అతడిని ఎంబులెన్స్‌లో తీసుకు వెళ్ళుతున్నారు
ఇప్పుడే అతడు వాళ్ళ ఆవిడమీద చెయ్యెత్తబోయాడట

★ బాబూ నువ్వు పెద్దయ్యాక నిజాయితీ పరులకే ఓటెయ్యి అన్నాడు తండ్రి
అంటే నా జీవితంలో ఒక్కసారి కూడా నన్ను ఓటు వెయ్యి వద్దంటావా నాన్న అడిగాడు కొడుకు

★ ఓ ముసలామె రైల్వేస్టేషన్‌కి వచ్చి ఇక్కడనుంచి కాకినాడకు టిక్కెట్టు ఎంతండి అని అడిగింది
152 రూపాయలు చెప్పాడు బుకింగ్ క్లర్క్
ఓ టిక్కెటు ఇవ్వండి బాబూ, ఎక్కడనుంచి అడిగినా ఇదే రేటు చెబుతున్నారు అంది ముసలామె

★ చాలాకాలం కోర్టులో కేసు నాని నాని ఎలాగయితేనేం అపర్ణ మాధవ్‌లకు విడాకులు మంజూరయ్యాయి. ఇద్దరు సంతకాలు చేసేటప్పుడు అపర్ణ అంది మాధవ్‌తో ఇప్పుడే చెబుతున్నాను ఏ నెలలోనయినా మొదటి తారీఖున నాకు మనోవర్తి అందకపోతే మీ దగ్గరకు వచ్చేస్తా.

★ నీ బాయ్ ఫ్రెండ్ ఎలాగున్నాడోయ్ అడిగింది నవత
నువ్వు ఎవరి గురించి అడుగుతున్నావో ముందర చెప్పు తరువాత ఎలాగున్నాడో నేను చెబుతా అంది స్రవంతి.

★ మా తమ్ముడు రోజుకు ఏడెనిమిది జతల బట్టలు మారుస్తాడు
అలాగా ఇంతకీ అతని వయస్సెంత
మూడునెలలు.

★ ఎవరొస్తారని అలా చూస్తున్నావు అడిగాడు సృజన్
ఎవరైనా రాకపోతారా అని చెప్పింది కరుణ

★ మీ దగ్గర అన్ని రకాల విటమిన్ టాబ్లెట్స్ వున్నాయా అడిగాడు పేషెంటు
అన్ని వుంటే నేనే తీసుకుందును నీరసంగా బదులిచ్చాడు డాక్టర్

★ పూర్వ కాలంలో ఆడవాళ్ళు పిల్లలుండవచ్చా అని డాక్టర్లని అడిగేవారు
మరి ఇప్పుడో
ఇంటి ఓనర్లని అడగవలసి వస్తుంది.

★ ఏమిటి డాక్టర్ పేషేంట్సు అందరూ ఏడుస్తు పోతున్నారేం?
నర్స్ మోహినిని పనిలోనుంచి తీసేశానని చెప్పానంతే.

★ ఏమిటండీ వానాకాలంలో చన్నీళ్ళ స్నానం చేస్తున్నారు ఓ ఎమ్మెల్యే సతీమణి అడిగింది
ఎన్నికలవేడి చల్లార్చుకోవడానికి చెప్పాడు ఎమ్మెల్యే

★ ఒకవేళ ఎవరైన బ్రహ్మచారి పెళ్ళిచేసుకుంటే అతడికి వేసే శిక్ష విధిస్తారా, బ్రహ్మచారుల సంఘంలో కొత్తగా చేరిన ఓ సభ్యుడు అడిగాడు సెక్రటరిని
లేదు,పెళ్లికంటే దారుణమయిన శిక్ష మరొకటి వుండదు వెంటనే అన్నాడు సెక్రటరి.

★ మా ఆవిడను కాపాడినందుకు మీ కెంత ఇవ్వమంటారు డాక్టరుని అడిగాడు వంశీ ఎంతయిన యివ్వండి ఆవిడ ఎంత విలువ చేస్తుందనుకుంటే అంత ఇవ్వండి ఆనందంగా అడిగాడు డాక్టరు వెంటనే అతని చేతిలో ఐదుపైసల బిళ్లను పెట్టి బయటకొచ్చేశాడు వంశీ

★ నేను నోట్సు చెబుతుంటే వ్రాసుకోవే? అడిగాడు హిస్టరి మాష్టారు
నా దగ్గరుందండీ జవాబిచ్చాడు అభినవ్
ఎప్పుడు వ్రాసావేమిటి?ఆశ్చర్యంగా అడిగాడు మాష్టారు
నేను వ్రాయలేదండీ మా ముత్తాతగారు వ్రాసిన నోట్సు ఇప్పటికీ నాదగ్గర బద్రముగా వుందండి చెప్పాడు అభినవ్

★ మా ఆయనను ఎవ్వరు బ్లాక్‌మెయిల్ చెయ్యలేరు
ఎందుకని
అదే ఆయన వృత్తి

★ గౌతమి ఎక్స్‌ప్రెస్ సమయానికి వస్తుందా అడిగాడు గుర్నాదం
అది రైలు పట్టాల మీద వున్నంత కాలం మేమెప్పుడు సమయాన్ని గురించి ఆలోచించం చెప్పాడు ఎంక్వయిరి క్లర్కు

★ ఇప్పుడు నేను లంచ్ చెయ్యడానికి వెళ్లనా అడిగాడు ఆనంద్
ఎందుకు? పొద్దున నుంచి స్టాంప్స్ మింగుతూనే వున్నావుకదా అవి సరిపోలేదా కోపంగా అడిగాడు ఆఫీసర్

★ త్వరగా మీ వాడికి పెళ్లి చేసెయ్యండి అంది అపర్ణ
చేద్దాములే తొందరేమిటి అన్నాడు మాధవ్
మీకేం అలాగే చెబుతారు రోజూ ఒళ్ళు హూనం చేయించుకునేది నేనేగా అంది అపర్ణ నిట్టూరుస్తూ

★ మీ ఓటును నాకే వెయ్యండి వంశీగారు అభ్యర్థించాడో అభ్యర్థి
అలాగే నేను వెళ్లేసరికి నా ఓటు వుంటే తప్పకుండా మీకే వేస్తాను హామీ ఇచ్చాడు వంశీ

★ నీకెందుకు విడాకులివ్వాలి అడిగాడు జడ్జీ
నాకు పెళ్లయ్యింది కాబట్టి చెప్పాడు వంశీ

★ ఒక నెల సెలవు కావాలి సార్ అడిగాడు భాస్కర్
నేను రెండు నెలలు సెలవులో ఉన్నా ఆ సెలవు సరిపోదా? అడిగాడు మేనేజర్

★ ఆరు నెలల నుంచి ఇంటి అద్దె కట్టడం లేదు నీకు నాలుగు రోజులు టైమిస్తున్నాను అన్నాడు యింటిఓనర్
చాలండి, రిపబ్లిక్ దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, ఉగాది, దసరా ఆ నాలుగు రోజులుగా తీసుకుంటా చెప్పాడు భాస్కర్

★ అబ్బ! మీరిచ్చిన అయింట్‌మెంట్ అద్భుతం డాక్టర్ గారు చేతికి వ్రాసి వ్రాయగానే నొప్పిపోయి హుషారు వచ్చేసింది అన్నాడు పేషెంటు
అలాగా! అయితే ఆ ఆయింటుమెంటును కాస్త మీ తలకికూడా పట్టించు అన్నాడు డాక్టర్.

★ రమేషు, కుమార్‌లు ప్రాణస్నేహితులు రమేషు యొక్క ముగ్గురు భార్యల దహన సంస్కారాలకి కుమార్ హాజరయ్యాడు నాలుగోసారి మాత్రం హాజరు కాలేదు
"నాలుగోదానికి మీరెందుకు వెళ్ళలేదు. ఆశ్చర్యంగా అడిగింది అతని భార్య
ప్రతి సారి నేనే వెళ్ళితే ఏం బాగుంటుంది? అతను పిలవగానే నేను వెళ్ళిపోవడమే కాని ఒక్కసారైనా నేనుపిలిచానా? అందుకే వెళ్లలేదు చెప్పాడు కుమార్

★ స్రవంతి నన్ను అమితంగా ప్రేమిస్తున్నదని ఎలా చెప్పగలవు?
ఆమెను ఎంత అడిగినా పెళ్ళికి ఒప్పుకోవటంలేదు?

★ "నీకేం కావాలోయి?" శోభనం గదిలో అడిగాడు మాధవ్
'విడాకులు' చెప్పింది ఠక్కున అపర్ణ

★ "ఏమండీ.... మీ థియేటర్లో ఎలుకలున్నాయి!" షో మధ్యలోనుంచి ఓ ప్రేక్షకుడొచ్చి కంప్లయింట్ ఇచ్చాడు.
"ఆ...అందుకే కదా,ఈ రోజు పాముల్ని వదిలిపెట్టా!" అన్నాడు థియేటర్ మేనేజర్.

★ "ఐదొందల కేజీల అమ్మాయిని పెళ్ళి చేసుకున్నావు. అందువల్ల ఏమైనా లాభం కలిగిందా?" అడిగాడు రమేష్?
"ఓ...చలికాలంలో వేడి,ఎండాకాలంలో నీడ దొరుకుతున్నాయి" చెప్పాడు కుమార్.

★ "ఇంతకుముందు మీ నాన్నగారి పేరు రామరావు అని చెప్తుండే వాడిని, ఇప్పుడు భీమారావు అని చెబుతున్నావేం?" అడిగాడు రవి.
"ఆయన భీమా ఏజెన్సీ తీసుకున్నప్పటి నుండి ఆయన పేరుని భీమారావుగా మార్చుకున్నాడు మరి....." చెప్పాడు గిరి.

★ "ఒక్కటే ఒక తప్పుడు మాట చెప్పడంవల్ల నాకు ఉద్యోగం వచ్చేసింది" అంది నవతా.
"ఏం చెప్పావేమిటి?" అడిగింది హైమ.
"మిస్ నవతా అని చెప్పబోయి కిస్ నవతా అని చెప్పా. అంతే"

★ "మా కుక్కచాల తెలివైనది"
"ఎలా చెప్పగలవు?"
"ఎయిడ్స్ వస్తుందని ముందు జాగ్రత్త చర్యగా ఎవరిని కరవదు!"

★ "మంత్రిగారు రాయి తగిలి ఆసుపత్రిలో చేరారు."
"ఏ రాయేమిటి?"
"ఆయన ఎమ్మెల్యేగా వున్నప్పుడు బ్రిడ్జి తవ్వడానికి సంబంధించి శంకుస్థాపన రాయి తగిలి....

★ "మీ టేబుల్ పైన చాల పుస్తకాలున్నాయి పేషెంట్లు చదవడానికి వుంచారను కుంటా!" అన్నాడు వంశీ.
"కాదండి అవి పేషెంట్లు నా దగ్గరకు వచ్చేవరకు నాకు బోర్ కొట్టకుండా వుండటానికి.....!" అసలు విషయం చెప్పి నాలికకరుచుకున్నాడు డాక్టర్.

★ "మా ఆవిడ వెనకాల నేను ఒక్కటే పని చేస్తాను."
"ఏంటది?"
"ఆవిడ జాకెట్టు హుక్స్ పెట్టడం!"

★ "రైళ్ళ స్పీడ్ పెంచడానికి మీరేం చర్య తీసుకుంటున్నారు?" రైల్వే మంత్రిని అడిగాడు విలేఖరి.

"డ్రైవర్లని తొలగిస్తున్నాము!" చెప్పాడు మంత్రిగారు.

★ "మా ఊర్లో గుడిపూజారి క్రికెట్ పిచ్చివాడు!"

"ఎలా చెప్పగలరు?"

"కొబ్బరి కాయను కొట్టి ఇవ్వమన్నప్పుడల్లా ఆయన తొడకి రాసి మరీ కొడతాడు."

........ .......... .........